01ATP28_01ATP28.qxd 28-11-2025 PM 10:01 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 29 నవంబర్ 2025 పేజీలు : 04

అనంతపురం శారదనగర్‌లో విషాదం

- తల్లి, కొడుకు మృతి - గొంతు కోయడంతో మృతి చెందిన కుమారుడు

- ఉరివేసుకుని చనిపోయిన తల్లి - హత్యలా..ఆత్మహత్యలా..?

- కూతురు మృతికి తన అల్లుడే కారణం అంటున్న బంధువులు - పోలీసుల అదుపులో రామగిరి డిప్యూటీ ఎమ్మార్వో రవికుమార్

- మృతదేహాలను కర్నూలుకు తీసుకెళ్లిన బంధువులు- వివిధ కోణాల్లో అనంతపురం డిఎస్పీ శ్రీనివాసులు దర్యాప్తు

గొంతుకోయడంతో చనిపోవడం సహస్ర

ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న అమూల్య

భర్తతో అమూల్య, కుమారుడు సహస్ర (ఫైల్‌ఫోటో)

పుట్టిన రోజు వేడుకల్లో కుమారుడితో అమూల్య (ఫైల్‌ఫోటో)

అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరం శారద నగర్‌లో తల్లి అమూల్య(30) కుమారుడు సహస్ర(4) మృతి రాష్ట్రంలోనే చర్చనీయాంశంగా మారింది. ఇవి హత్యలా.. ఆత్మహత్యలా అన్నది అంతుపట్టక పోవడంతో వివిధ కోణాల్లో అనంతపురం డిఎస్పీ శ్రీనివాసులు నేతృత్వంలో వన్‌టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి డిప్యూటీ తహశీల్దారుగా పని చేసే రవికుమార్ సతీమణి అమూల్య, కుమారుడు సహస్ర చనిపోవడం చర్చనీయాంశంగా మారింది. కుమారుడు సమ్రసను గొంతుకోసి చంపివేసి ఆ బాలుడి తల్లి అమూల్య ఉరివేసుకుని చనిపోయిందని ప్రాథమికంగా పోలీసులకు ఫిర్యాదు అందింది. కుమారున్ని చంపివేసి తల్లి ఎందుకు ఆత్మహత్య చేసుకుంది..? ఇది వరకట్నపు వేదింపులా, భార్యభర్తల మధ్య గొడవలా, లేక మానసిక కారణాలా అన్నది అంతుపట్టడం లేదు. ఈ సంఘటనలో భాగంగా రామగిరి డిప్యూటీ తహశీల్దారు రవికుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని వివిధ కోణాల్లో విచారణ చేస్తున్నారు. తన మనవడు సమ్రస, కుమార్తె అమూల్య మృతికి తన అల్లుడు రవికుమార్ కారణమంటూ అమూల్య తల్లిదండ్రులు, ఇతర బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో రవికుమార్ పెళ్లి అయినప్పటి నుంచి తన కుమార్తెను ఇబ్బంది పెడుతూ వచ్చాడని, ఇందుకు రవికుమార్ కారణమంటూ అమూల్య బంధువులు డిమాండ్ చేస్తున్నారు. అమూల్య, సహస్ర మృతదేహాలను అల్లుడు బంధువులకు అప్పగించకుండా అమూల్య తల్లిదండ్రులు కర్నూలుకు తీసుకెళ్లినట్లు సమాచారం. అనంతపురం నగరంలోని శారద నగర్‌లో గురువారం జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అనంతపురం నగరంలోని శారద నగర్‌లో ఒక అపార్ట్‌మెంట్ 303 ఫ్లాట్‌లో రామగిరి డిప్యూటీ తహశీల్దారు రవికుమార్ నివాసం ఉంటున్నాడు. గురువారం ఉదయం రవికుమార్ డ్యూటీ నిమిత్తం అనంతపురం నుంచి రామగిరికి వెళ్లారు. గురువారం డ్యూటీ నుంచి రాత్రి అనంతపురంకు వచ్చినప్పుడు ఇంటి తలుపులు తీయకపోవడంతో అనుమానం వచ్చి చుట్టుపక్కల వారిని, పోలీసులను పిలిచి తలుపులు బద్దలు కొట్టారు. ఇంటిలోపలికి వెళ్లి చూస్తే అమూల్య ఉరివేసుకుని చనిపోవడం, బాలుడు గొంతుకోయడం వల్ల చనిపోయినట్లు కనిపించింది. ఈ విషాధ సంఘటన తెలుసుకున్న అమూల్య తల్లిదండ్రులు, ఇతర బంధువులు కర్నూలు నుంచి అనంతపురంకు చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కూతురు అమూల్య, మనవడు సహస్ర మృతికి కారకులైన రామగిరి డిప్యూటీ తహశీల్దారు రవికుమార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రవికుమార్ అమూల్య పెళ్లి ఐదేళ్ల క్రితం జరిగిందని పెళ్లి సమయంలో 50 తులాల బంగారు, 50లక్షల డబ్బును వరకట్నంగా ఇచ్చామని, ఇంకా డబ్బులు కావాలని తరచూ డిమాండ్ చేస్తూ వచ్చాడని, ఈ వరకట్న వేదింపులే ఇందుకు కారణమని అమూల్య తల్లిదండ్రులు చెబుతున్నారు. అదే సమయంలో అమూల్య మానసిక కారణాలతోనే ఈ ఉదంతానికి ఒడిగట్టిందని ఇందులో రవికుమార్‌ది తప్పేమి లేదని రవికుమార్ బంధువులు చెబుతున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ఈ సంఘటనపై అనంతపురం డిఎస్పీ శ్రీనివాసులు నేతృత్వంలో వన్‌టౌన్ పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

డిసెంబర్ 5వ తేదీన మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమం నిర్వహణ

- Iవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పిటీఎం నిర్వహణ

- పేరెంట్ టీచర్ మీటింగ్ పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయండి: ప్రెస్ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

జిల్లావ్యాప్తంగా డిసెంబర్ 5వ తేదీన మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 3.0 (మెగా పిటిఎం 3.0) కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గతంలో రెండు మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం డిసెంబర్ 5వ తేదీన మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమాన్ని చేయబోతున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఆదేశాల మేరకు అర్థపూర్వకంగా, సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు జిల్లాలో 2.06 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలలో చదువుతున్నారని, వారితో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొంటారన్నారు. ప్రభుత్వ బడికి పిల్లలను పంపించేటప్పుడు మొత్తం ప్రభుత్వం, టీచర్ చూసుకోవాలని కాదని, అందరి భాగస్వామ్యం పిల్లల భవిష్యత్తులో ఉందనేది ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, దాతలు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్ పర్సన్, సభ్యులు, అధికారులు అందరూ పాల్గొంటారన్నారు. సుమారు 10,000 మందికి పైగా ఉపాధ్యాయులు. ఎస్ఎంసీ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పంచాయతీ ప్రెసిడెంట్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రభుత్వ సిబ్బంది అందరూ పాల్గొంటారని అన్నారు. ప్రతి ఒక్క స్కూల్లో పిల్లల అకడమిక్ అభివృద్ధి, గత కొన్ని నెలల్లో వారు స్కూల్లో నేర్చుకున్న అకడమిక్స్ వివరాలు, ప్రోగ్రెస్ కార్డ్/మార్కులు తల్లిదండ్రులతో చర్చించడం, ఎస్ఎంసీ (స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ) సభ్యులు తల్లిదండ్రులతో కలిసి స్కూల్ అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చిస్తారు అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఒక్కొక్క స్కూల్‌కు హాజరు కావాలని, అందుకు సంబంధించిన మ్యాపింగ్ కూడా జరుగుతుందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడానికి, విద్యార్థుల విద్యా స్థాయిపై తల్లిదండ్రులకు అవగాహన మంచి వాతావరణం ఏర్పాటుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఇది ఒక పండుగ వాతావరణంలో, సమగ్ర విద్యా అభివృద్ధికి దోహదపడే విధంగా నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం భోజనం 1 గంట సమయం వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి డొక్కా సీతమ్మ భోజన కార్యక్రమంలో సహపంక్తి భోజనాన్ని కూడా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు హోలీస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టులను అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమం నిర్వహణ ద్వారా నిరక్షరాస్యత నష్టాలు, అక్షరాస్యత ఆవశ్యకతపై ఏ విధంగా పెంచుకోవాలనే దానిపై ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం గురించి తెలియజేయబడుతుంది అన్నారు.దీని కోసం జరిపిన బేస్‌లైన్ సర్వే వివరాలు, అంటే చిన్న పిల్లలకు చదవడం, రాయడం, లెక్కలు చేయడం వంటి వాటిపై అవగాహన ఉందా లేదా అనే అంశాలు తల్లిదండ్రులతో చర్చిస్తారు. తదుపరి మూడు నెలల క్యాంపెయిన్ కింద ఎఫ్ ఎల్ ఎన్ లెర్నింగ్‌ను ముందుకు తీసుకెళ్లే కార్యాచరణ కూడా వివరిస్తారన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ ప్రణాళికతో చదివించడం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 5 నాటికి 10వ తరగతి సిలబస్ చాలా వరకు పూర్తవుతుంది కాబట్టి, ఆ తర్వాత 100 రోజుల ఇంటెన్సివ్ యాక్షన్ ప్లాన్ గురించి తల్లిదండ్రులతో చర్చిస్తారనీ, రాబోయే పదవ తరగతి పరీక్షల్లో 100 ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రతి రోజు అదనపు తరగతులు, శిక్షణ వంటి కార్యక్రమాలు ఉంటాయనీ అన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రి తమ పిల్లలతో పాటు ఈ మెగా పీటీఎంకు తప్పకుండా హాజరు కావాలని కోరారు. అప్పుడే వారికి తమ పిల్లల ప్రోగ్రెస్ గురించి అవగాహన కలుగుతుందనీ పేర్కొన్నారు. జిల్లాలోని 1,724 మరియు 28 ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల్లో నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 1752 పాఠశాలలు, కళాశాలల్లో మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమం నిర్వహిస్తుండగా, మొత్తం 2,15,504 మంది విద్యార్థులు ఈ కార్యక్రమం లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓలు, ఉపాధ్యాయులు విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ స్థాయిలో మంత్రి, ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై తల్లిదండ్రులకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. మీడియా మిత్రులు కూడా దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి ఈ కార్యక్రమం జరిగే ప్రాంతంలో ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు తదితరులు అందరూ పాల్గొనేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈవో ప్రసాద్ బాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఓ.ఆనంద్

కూటమి పాలనలో వ్యవసాయ రంగానికి పూర్వ వైభవం

- అడుగడుగునా సాదర స్వాగతం పలికిన టీ వీరాపురం రైతన్నలు గ్రామ ప్రజలు - రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటున్న దృశ్యం, రైతన్న మీకోసం కరపత్రాలను రైతులకు అందిస్తున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

రాయదుర్గం రూరల్ నవంబర్ 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి పాలనలో వ్యవసాయ రంగానికి పూర్వ వైభవం వస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం మండల పరిధిలోని టీ వీరాపురం గ్రామంలో శుక్రవారం ఆయన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో వ్యవసాయ కుటుంబాలను పలకరిస్తూ, వ్యవసాయ రంగంలో ప్రభుత్వ సహకారంపై రైతులతో సంప్రదింపులు జరిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలలో రాయదుర్గం నియోజకవర్గంలో ఇప్పటికే 90 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనలో అడుగడుగునా అవస్థలు ఎదుర్కొన్న అన్నదాతల్లో ఈ రోజు ఆనందం వ్యక్తమౌతోందన్నారు. ఇంత కష్టంలోనూ చంద్రబాబు నాయుడు తమకు ఒక అన్నలాగా, ఒక తండ్రిలాగా చేయి పట్టి నడిపిస్తున్నారనే భావన ప్రతి రైతు కుటుంబంలోనూ వ్యక్తమవుతోందన్నారు. గ్రామంలోని రైతులతో ముఖాముఖి మాట్లాడినప్పుడు, మంగమ్మ అనే ఒక మహిళ రైతు ఎప్పుడూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండాలని, మళ్ళీ మళ్ళీ ఆయనే గెలవాలని బలంగా కోరుకుంటున్నట్టు చెప్పిందన్నారు. మరో మహిళ రైతు మీరు ఉన్నారు కదా మాకేం భయం. మాకు అన్ని అందుతున్నాయని ధీమా వ్యక్తపరిచిందన్నారు. వ్యవసాయ రంగానికి పెద్ద పేట చంద్రబాబు నాయుడు వచ్చిన తర్వాతనే వ్యవసాయం రంగంలో ఆధునిక పద్ధతులు పాటించడానికి వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. అట్లాగే బిందు సేద్యాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామన్నారు. ఇదే గ్రామానికి చెందిన వంద్రప్పా అనే రైతుకు ఏడు ఎకరాలు ఉంటే రెండు లక్షల రూపాయలు దాకా సబ్సిడీ రూపంలో ఆయనకు వచ్చిందన్నారు. గతంలో ఐదు ఎకరాలకే పరిమితమైన ఈ డ్రిప్ రాయితీని తామందరూ కూడా చంద్రబాబు నాయుడు దగ్గరికి వెళ్లి అనంతపురం జిల్లాకు పది పరికరాలకు విస్తరించాలనీ విన్నవించాలన్నారు. అప్పుడే ఎక్కువ మంది రైతులు వీటిని ఉపయోగించుకుంటారని చెప్పడంతో ఆయన రెండో ఆలోచన చేయకుండా అందుకు అంగీకరించారన్నారు.

వరి రైతులను ఆదుకుంటాం

డిసెంబర్ రెండో వారంలో కనీస మద్దతు ధరపై వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. అధికారులందరినీ ఇప్పటినుండే సమయత్వం కావాలని సూచించడం జరిగిందన్నారు. ఒకవేళ రైతులు కోరితే ఇంకా ముందుగానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తామని కాలవ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు, కాటా హనుమంతు రాయుడు, సోము, రాజశేఖర్, విజయ్ కుమార్, గంగాధర్ శెట్టి, సుంకన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కూటమి నాయకులు గాల్లో తిరగడం మానేసి రైతుల హృదయాల్లోకి చూడండి

రైతులకు ఎప్పుడూ వైసీపీ అండగా ఉంటుంది ధైర్యంగా ఉండండి : మాజీ మంత్రి డా,,సాకే శైలజనాథ్

అరటి పంటను పరిశీలిస్తున్న శైలజనాథ్, మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న శైలజనాథ్

బుక్కరాయసముద్రం నవంబర్ 28 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ గాల్లో తిరగకుండా పరదాలు కట్టుకొని తిరగకుండా భూమి మీద తిరిగి రైతులవద్దకు వస్తే రైతుల బాధలు అర్థమవుతాయని మాజీ మంత్రి నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలోని బుక్కరాయసముద్రం, శింగనమల, నార్పల, పుట్లూరు, యల్లనూరు, తాడిపత్రి తదితర ప్రాంతాల్లో అరటి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు గుండెకోతకు గురవుతున్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండలంలోని నీలారెడ్డిపల్లి, చెదుళ్ళ గ్రామాల్లో వైఎస్సార్సీపీ శ్రేణులతో కలసి శైలజనాథ్ నేరుగా అరటి తోటలను పరిశీలించి రైతులతో మాట్లడి పంట నష్ట వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ అరటి పంట వేసిన రైతులకు కొనుగోలు దారులు లేక పండ్లను గొర్రెలకు ఇస్తున్న పరిస్థితి ఈ కూటమి ప్రభుత్వంలో వచ్చిందన్నారు. గ్రామ సచివాలయాల్లో కూర్చో కుండా రైతు తోటల్లోకి వచ్చి రైతు బాధను కళ్లారా చూస్తే పరిస్థితి అర్థమవు తుందని వ్యాఖ్యానించారు. గిట్టుబాటు ధర లేక అరటి పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్‌చేశారు. పంట పండించిన రైతులకు దలారుల వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ అధికారులు ఏడున్నర వేలకే కొనుగోలు చేస్తాం అని చెప్పారని మేమే పండిన పంటను అందిస్తాం ఆ డబ్బులు నేరుగాఈ రైతుల ఖాతాల్లోకి ఇవ్వండి అని విన్నవించారు. గిట్టు బాటు ధరలేక మొక్కజొన్న రోడ్ల మీద పడేసే దుస్థితి కనిపిస్తుంది. డీల్లీ వాళ్లతో మాట్లాడాం అక్కడ మాట్లడాం అంటూ మాటలు కాకుండ చేతలతో చేసి రైతు కష్టాలని తీర్చాలని ప్రభుత్వన్ని డిమాండ్‌చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోన్‌రెడ్డి రైతుల పై భారం మోపకుండా ప్రత్యేక రైలు ఏర్పాటు చేసి డీల్లీ మార్కెట్లో అమ్మకాలు జరిపి రైతులకు లాభం చేకూర్చరని వారిని చూసి కూటమి నాయకులు బుద్ధితెచ్చుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం దిక్కుమాలిన పనులు మానేసి రైతులకు లాభాలు చేకూరే విధంగా పనిచేస్తే రైతులు మరో పంట వేసుకోనే ధైర్యం వస్తుందన్నారు. రైతుల బాద విమానాల్లో తిరిగేవారికి, రివ్యూ మీటింగ్‌లో కూర్చునే వారికి అర్థం కాదని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పిటీసీ నీలం భాస్కర్, సర్పంచులు పార్వతి, మాజీ సర్పంచు ఉట్టి కాటమయ్య, అన్నేరి ఆదినారాయణ, వడియంపేట అంజి, శ్రీనివాసురెడ్డి, వైస్ సర్పంచు శ్రీనివాసురెడ్డి, కొర్రపాడు భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పిటీసీ గువ్వల శ్రీకాంతురెడ్డి, రాధ మనోహర్‌రెడ్డి, రైతువిభాగ మండల అధ్యక్షులు జయరామిరెడ్డి, రోటరీపురం గంగరాజు, నాగ, నాగరాజు, వడ్డెసత్తి, నరేష్, కొత్తపల్లి నిమ్మల భాస్కర్, భాస్కర్‌రెడ్డి, నాగలింగ, తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సుబ్బరాయసాగర్‌ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

సుబ్బరాయసాగర్ గేట్లను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ ,హెచ్ఎల్‌సి అధికారులతో మాట్లాడుతున్న దృశ్యం

పుట్లూరు, నవంబర్ 28 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలోని సంజీవపురం గ్రామ సమీపంలో వున్న సుబ్బరాయసాగర్‌ను శుక్రవారం జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ పరిశీలించారు. గేట్లు పైకి లేవకుండా మొరాయించడంపై హెచ్ఎల్‌సి అధికారులతో చర్చించారు. శివమొగ్గ నుండి శాంకేతిక నిపుణులను రప్పించి రెండురోజులు గేట్లు మరమ్మత్తులు చేయాలని ప్రయత్నం చేసామని, నీటిలోకి ఆక్సిజన్ ఏర్పాటు చేసుకొని పరిశీలించారని కానీ సక్సెస్ కాలేదని జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మకు హెచ్ఎల్‌సి అధికారులు వివరించారు. సుబ్బరాయసాగర్‌లో నీటిమట్టం తగ్గగానే గేట్ల వద్ద మరమ్మతులు చేయించి పుట్లూరు చెరువుకు నీటి విడుదల చేస్తామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎల్‌సి ఎస్ఇ సుధాకర్‌రావు, ఈఈ పార్థసారథి, డిఇ సూర్యనారాయణ, ఏఇ శ్రీనివాసులు, తహశీల్దార్ శేషారెడ్డి పాల్గొన్నారు.

నాడు ప్రతిపక్షంలో మాజీ ఎమ్మెల్సీ రెవెన్యూ డివిజన్ కోసం పోరాటం

- నేడు స్వపక్ష అధికారంతో దక్కిన ఫలితం - ఎన్నికల హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్సీ

ఆర్డిఓ కార్యాలయం కోసం నిరసన చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ (ఫైల్ ఫోటో)

అమరాపురం నవంబర్ 28 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గ కేంద్రంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయం కోసం 2022 సంవత్సరంలో ప్రతిపక్ష పార్టీలో మడకశిర నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా కొనసాగుతున్న సమయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి యొక్క ఆనాటి పోరాట ఫలితమే నేడు రెవిన్యూ డివిజన్ కార్యాలయం రావడం జగమెరిగిన సత్యం. ముఖ్యంగా గుండుమల తిప్పేస్వామి నాయకత్వంలో అఖిల పక్షం నాయకులు కలిసి తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసనలు, ధర్నా, మౌనదీక్ష, ర్యాలీలు వంటి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు అప్పటి అధికార వైకాపా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పోస్ట్ ద్వారా నివేదిక ఇవ్వడంతో పాటు ఈ ప్రాంత ప్రజల సంతకాలతో కూడిన నివేదికలను అధికారుల ద్వారా ప్రభుత్వానికి విన్నవించినటువంటి దాసులాలు ఉన్నాయి. మడకశిర నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని తపన తో పాటు నియోజకవర్గ సర్వతో అభివృద్ధి ఎల్లవేళలా ఆలోచించే మడకశిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతమాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి తోడుగా, పోరాట యోధుడు ఇచ్చిన మాట నిలుబెట్టాలనే తపన ఉన్న మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుల కృషి ఫలితమే మడకశిరకు రెవిన్యూ డివిజన్ కార్యాలయం రావడానికి మూల కారణం. ముఖ్యంగా 2024లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు మడకశిర నియోజకవర్గంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని తీసుకొని వచ్చి ఈ ప్రాంతం రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చిన విధంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆశీస్సులతో నేడు రెవిన్యూ డివిజనల్ కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం ద్వారా ఈ ప్రాంత రైతులు ఆనందానికి అవధులే లేవు. నియోజకవర్గంలో అమరాపురం అగలి మండలాల ప్రజలు కర్ణాటక బార్డర్ ఏరియా నుండి 100 కిలోమీటర్లు భూ సమస్య పరిష్కారం కోసం వెళ్లాల్సి ఉండేది. ప్రతి ఒక్క రైతు కూడా తమ సమస్యల పరిష్కారానికి ఆర్డిఓ కార్యాలయాన్ని మడకశిరకు తీసుకురావడం పట్ల ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల

ర్యాలీ నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు (ఫైల్ ఫోటో)

తిప్పేస్వామిలకు అభినందనలను తెలియ జేస్తున్నారు. నేడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలాల్లోనూ కూడా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ల చిత్రపటానికి పాలాభి ేషకం నిర్వహిస్తున్నటువంటి వినూతనమైన కార్యక్రమాలు చేపట్టడం అభినంద నీయం. తాతల కాలం నాటి నుంచి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి పెను కొండ ఆర్డీవో కార్యాలయానికి వెళ్లాల్సిన ప్రజల వెతలను తీర్చిన కూటమి ప్రభు త్వానికి మరియు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామి కి టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తికి మరియు బిజెపి జనసేన కూటమి నాయకులకు నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న అమిలినేని ఎమ్మెల్యే సురేంద్రబాబు

రచ్చబండ గ్రీవెన్స్ లో ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే , మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేంద్ర బాబు

కుందుర్పి ,నవంబర్ 28, ప్రభాతవార్త

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వము లక్ష్యమని కల్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబు అన్నారు. కుందుర్పి మండలం జంబగుంపల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా ఇప్పటికే రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రెండు విడతల్లో 14 వేల రూపాయలను రైతుల ఖాతాల్లో జమచేశామన్నారు. రైతుల వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్

కళ్యాణదుర్గంలో బడుగు బలహీన వర్గాలైన బిసీ ఎస్సీ లపై దాడుల దమనకాండ కొనసాగుతోంది మాజీ ఎంపీ తలారి రంగయ్య

క్యళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 28 ప్రభాతవార్త

బాధితురాలు చంద్రకళకు ఆర్థిక సహాయం చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం ప్రాంతంలో బడుగు బలహీన వర్గాలైన బిసి ఎస్సి లపై అధికార పార్టీ నాయకుల దాడుల దమనకాండ కొనసాగుతోందని వారి ప్రాణాలకు విలువ లేకుండా పోవడం ఆందోళనకరమని మాజీ ఎంపీ కళ్యాణదుర్గం వైకాపా సమన్వయకర్త తలారి రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు ఆయన కళ్యాణదుర్గం పట్టణ నికి చెందిన వడ్డే కాలనీలోని పార్టీ కార్యకర్త వడ్డే చంద్రకళ కు ఎన్ఆర్ఐ ల సహకారంతో బాధితురాలికి రెండు లక్షల 20 వేల రూపాయల ఆర్థిక సహాయంను పార్టీ నాయకులు తో కలిసి శుక్రవారం అందజేశారు స్థానిక టిడిపి నాయకుల వేధింపులతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వడ్డే కాలనీకి చెందిన చంద్రకళ కుటుంబానికి అండగా ఉంటానని గతంలో ఇచ్చిన హామీని తలారి రంగయ్య నిలబెట్టుకున్నారు ఘటన జరిగిన తరువాత బాధితురాలిని పరామర్శించి పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, ఆమె వైద్య ఖర్చులకు మరియు కుటుంబ పోషణకు ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ కేవలం హామీలు ఇవ్వడం కాదు, బాధితులకు ఆపద సమయంలో అండగా నిలబడటం మన బాధ్యత అని ఆమె కోలుకునే వరకు మరియు న్యాయం జరిగే వరకు మేము అండగా ఉంటాం, అని పునరుద్ఘాటించారు. బ్రహ్మసముద్రం మండలం బోయ ఆనంద్ పరువు హత్యకు గురవడం గతంలో పట్టణానికి చెందిన తలారి శ్రావణి ఆత్మహత్యకు పాల్పడటం ఇలా చెప్పుకుంటూ పోతే అధికార పార్టీ నాయకుల ఆగడాలు కు హద్దు లేకుండా పోతుందని ఈ విషయంలో తాము బాధితులకు అండగా నిలబడి పోరాటాన్ని సాగిస్తామని హెచ్చరించారు బాధిత మహిళా చంద్రకళకు ఆర్థిక సహాయం చేయడానికి సహకరించిన వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ఎన్నారై స్టేట్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి నాగేశ్వర్ రెడ్డి లకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాననన్నారు. తమ పార్టీకి చెందిన ఎన్నారై సోదరులు ఎప్పుడూ సామాజిక బాధ్యతతో ముందుకొస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మహేంద్ర రెడ్డి, ఎన్నారైలు జస్వంత్ రెడ్డి, దీపక్ రెడ్డి, కంభం చంద్రశేఖర్ రెడ్డి మండల కన్వీనర్ లు చంద్రశేఖర్ రెడ్డి గొల్ల సూరి హనుమంత రాయుడు జెడ్పిటిసి గుదెళ్ల నాగరాజు సుధీర్ తలారి చరణ్ దొడకట్ట మురళి నీరుగంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి

బెలుగుప్ప, నవంబర్ 28 ప్రభాతవార్త

బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి

స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్-14 బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 6వ తరగతి విద్యార్థి భార్గవ్‌రామ్ ఎంపికయ్యారు. ఈనెల 29 నుండి డిసెంబర్ ఒకటవ తేదీ వరకు చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటాడని ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్ తెలియజేశారు. ఈనెల 19వ తేదీ ఆర్డిటి అనంతపురంలో జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని గోపాల్ రెడ్డి పిడి తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రుద్రన్న, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజే శారు.

దంతాల పరిశుభ్రతపై అవగాహన

బ్రహ్మ సముద్రం నవంబర్ 28 ప్రభాతవార్త

దంతాల శుభ్రతపై వివరిస్తున్న దృశ్యం

దంత వైద్యాధికారి డాక్టర్ సతీష్ ఆధ్వర్యంలో బ్రహ్మసముద్రం బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దంత వైద్యాధికారి డాక్టర్ సతీష్ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం లేచిన వెంటనే మరియు రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా దంత ధావనం చేయాలని, భోజనం చేసిన తర్వాత నోటిలో నీళ్లు పుక్కిలించాలని తెలిపారు. అదే విధంగా కూల్ డ్రింకులు లాంటి చల్లటి పదార్థాలు పల్లకి అతుక్కుపోయే చాక్లెట్లు లాంటి తీపి పదార్థాలు తినకూడదని, ఐఎస్ఐ గుర్తింపు పొందిన టూత్ పేస్ట్ తో పళ్ళు తోమి శుభ్రపరచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా దంత ధారణం ఏవిధంగా చేయాలో ప్రదర్శించి చూపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్ రాణిఎస్తేర్ సూపర్వైజర్ రామలక్ష్మి, ఫార్మసీ ఆఫీసర్‌మహేష్, ఇన్చార్జిప్రిన్సిపల్ మంజుల, ఏఎన్ఎం రామలక్ష్మి, ఆశావర్కర్లు రామలక్ష్మమ్మ ప్రేమక్క విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అనుమతులకు వ్యతిరేకంగా వైద్యం చేస్తే చర్యలు తప్పవు..

ఆర్.ఎం.పీ.లకు వైద్యాధికారి లిఖిత హెచ్చరిక..

చేసేది తక్కువ... నొక్కేది ఎక్కువ.అన్నట్టుగా ఉంది మీ వ్యవహారం

శెట్టూరు, నవంబర్ 28 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ లిఖిత

ప్రభుత్వ అనుమతులకు వ్యతిరేకంగా వైద్యం చేస్తే చర్యలు తప్పవని వైద్యాధికారి లిఖిత మండల పరిధిలో ఉన్నఆర్.ఎం.పీ. వైద్యులను హెచ్చరించారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆర్.ఎం.పీ.వైద్యులకు వైద్యాధికారి లిఖిత ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈసమా వేశానికి మండల వ్యాప్తంగా మొత్తం39మంది ప్రైవేటు వైద్యులు ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్లు ఉండగా కేవలం13మంది మాత్రమే హాజరయ్యారు. ఇందులో కొందరికి మాత్రమే సంబంధిత సర్టిఫికెట్లు13మంది కి మాత్రమే ఉన్నాయని మరికొందరూ రెండు మూడు రోజుల తర్వాత తీసుకొస్తా మన్నారని ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్లలో కేవలం ఒక్కరికే సర్టిఫికెట్ ఉన్నట్టు వైద్యాధికారి లిఖిత తెలియజేసారు.ఈ సందర్భంగా వైద్యాధికారి లిఖిత మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజల ఆరోగ్యాలతో ప్రయివేటు వైద్యులు చెలగాటం ఆడొద్దని..ప్రజల అనారోగ్యలే ప్రయివేటు డాక్టర్లు ఆదాయ వనరులుగా మార్చుకొని..చేసేది తక్కువ.. నొక్కేది ఎక్కువ అన్న చందంగా ప్రజలను ఆర్థికంగా కొల్లగొడుతున్నారన్నారు.. అలాగే. స్టెరాయిడ్, ఇవ్వకూడదని, సెలైన్ పెట్టకూడదని,గర్భవతులకు, బాలింతలకు,ఎటువంటి వైద్యం చేయకూడదని, గుళికలు ఇంజిక్షన్లు రోగులకు ఎక్కువ మోతాదులో ఇచ్చి ప్రజలను అనారోగ్యం పాలు చేస్తూన్నారని సమాచారం ఉన్నది అదే నిజమైతే ఎవ్వరిని ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు చేపడతామని ప్రయివేటు వైద్యులపై మండిపడ్డారు.ఇప్పటికైనాఆర్.ఎం.పీ.వైద్యులు మేల్కొని అనుమతులకు అనుగుణంగా వైద్యచికిత్సలు నిర్వహించి ప్రజలతో అక్రమ వ్యాపారం చేయక చికిత్సకు తగ్గ డబ్బులను తీసుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని వైద్యాధికారి డాక్టర్ లిఖిత సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీకి బిజెపి తీవ్ర అన్యాయం చేసింది

గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేస్తాం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

హిందూపురం టౌన్ నవంబర్ 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారతీయ జనతా పార్టీ ప్రత్యేక హోదా ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేసిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఏఐసిసి అబ్జర్వర్ అజయ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మాజీ రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం హిందూపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్లో స్థానిక నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసిసి అబ్జర్వ్ అజయ్ సింగ్, తులసి రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలన్నదే అధిష్టానం లక్ష్యమని తెలిపారు. నాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కరిపాలన దొందు దొందేనని అన్నారు. జగన్ చంద్రబాబు రాష్ట్రానికి రాహువు కేతువుగా మారారని అన్నారు. ఎన్డీఏ కూటమి అధిపతి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కనుసైగల్లో రాష్ట్రంలో పాలన సాగుతుందని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడంలో వైయస్ జగన్మోహన్ రెడ్డికి మించిన ఘనుడు చంద్రబాబు నాయుడు అని ఆయనకు అప్పుల ఆస్కార్ అవార్డు ఇవ్వచ్చు అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పరిపాలన ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళుతోందని తద్వారా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర గల చంద్రబాబు నాయుడు పరిపాలన అస్తవ్యస్తంగా తయారైందని అన్నారు. దేశంలో ఎంతో ఘన చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ కుల మత పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోటా సత్యం, ఎంహెచ్ ఇనాయతూల్లా కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండూరులో అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

లేపాక్షి, నవంబర్ 28 ప్రభాతవార్త

లేపాక్షి మండల పరిధిలోని కొండూరులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీఅయ్యప్పస్వామి దేవాలయం నిర్మాణానికి రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప 5 వేల రూపాయలను అందజేశారు. కొండూరులో దాతల సహకారంతో అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి మాలదారులు ఓ కమిటీగా ఏర్పడి దాతలను సంప్రదిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్పను సంప్రదించగా ఆయన 5 వేల రూపాయలను అందజేశారు. ఆలయ నిర్మాణంలో మరింత సహకారం అందజేస్తానని ఆయన మాలదారులకు హామీ ఇచ్చారు.

పనులు జరగవు - పారిశుద్ధ్యం మెరుగుపడదు..!

-చూస్తాము, చేస్తాము తప్పా చేసింది శూన్యం

-మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై కౌన్సిలర్ల అసహనం

-శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఏమి చేస్తున్నాడో ఆయనకే తెలియాలి

గుంతకల్లు, నవంబర్ 28 ప్రభాతవార్త

అధికారులను నిలదీస్తున్న నైరుతిరెడ్డి

పనులు చేయడంపై నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపల్ అధికారులపై పలువురు కౌన్సిలర్లు అసహనం వ్యక్తం చేశారు. కౌన్సిల్‌లో ఏ సమస్యపై మాట్లాడినా చూస్తాము, చేస్తాము అంటున్నారే తప్పా చేసిందేమి లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పదవీకాలం మరో నాలుగు నెలల్లో ముగుస్తున్నా వార్డుల్లో అభివృద్ధి పనులు జరగలేదని వాపోయారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ ఎన్.భవాని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైస్‌చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. కుక్కల బెడద తీవ్రంగా ఉందని ఎన్నిసార్లు విన్నవించినా అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదన్నారు. కొన్ని కాలనీల్లో నీళ్లు వారానికి ఒకసారి వస్తే, మరి కొన్ని కాలనీల్లో 15 రోజులకు ఒకసారి రావడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయమంటే, కొత్త పనులకు ప్రతిపాదనలు పంపడం ఏంటో అధికారులకే తెలియాలన్నారు. ఇలాంటి కమీషనర్‌ను గతంలో ఎప్పుడూ చూడలేదని ఆమె అసహనం వ్యక్తం చేశారు. 40 మంది తాత్కాలిక పారిశుద్ధ్య కార్మికులను తీసుకున్నామని చెబుతున్న అధికారులు వారు ఎక్కడ పని చేస్తున్నారో తెలియడం లేదని కౌన్సిలర్లు కృపాకర్, పవన్‌కుమార్‌గౌడ్ అన్నారు. గ్యాంగ్ వర్క్‌ల పేరుతో సిబ్బందిని తిప్పుతున్నారు తప్పా పారిశుద్ధ్యం మాత్రం మెరుగుపడలేదన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఏం చేస్తున్నారో ఆయనకే తెలియాలన్నారు. సత్యనారాయణపేట బ్రిడ్జి నుండి అయ్యప్పస్వామి దేవాలయం వరకు రోడ్డు గుంతల మయంగా మారిందన్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రధాన రహదారిని ఆర్అండ్‌బి శాఖపై చెబుతూ అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. తమ వార్డులో మూడేళ్లుగా కాంట్రాక్టర్ పనులు చేయడం లేదని కౌన్సిలర్ సాయిపోగు రంగమ్మ వాపోయారు. ఈ సమావేశంలో కమీషనర్ నయూమ్ అహమ్మద్, అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీదేవి, ఎంఈ ఇంతియాజ్‌అలీ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసులు, మెప్మా ప్రాజెక్ట్ ఆఫీసర్ మోహన్, డీఈలు షబానా, సుమ, రవిప్రకాష్‌నాయుడు, ఆర్ఐ ఎర్రిస్వామి, ఏఈలు హరికృష్ణ, సుదర్శన్, సిబ్బంది పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ భవాని

మాక్ అసెంబ్లీ లో పాల్గొన్న అభిజ్ఞకు ప్రశంసలు

కళ్యాణదుర్గం నవంబర్ 28 ప్రభాతవార్త :

మార్క్ అసెంబ్లీలో పాల్గొన్న అభిజ్ఞకు అభినందనలు తెలుపుతున్న దృశ్యం

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ 15వ వార్డులోని తలారి రమేష్,చంద్రకళ కూతురు తలారి అభిజ్ఞ నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం రోజున రాష్ట్ర రాజధానిలో మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొని కళ్యాణదుర్గం నియోజకవర్గం తరపున తలారి అభిజ్ఞ ప్రతిపక్ష మంత్రిగా తన గళం విప్పి మొక్కల పెంపకం గురించి ప్రశ్నించారు. కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన అభిజ్ఞ మార్క్ అసెంబ్లీలో పాల్గొని కళ్యాణదుర్గం ప్రాంతానికి గుర్తింపు తెచ్చారని మాజీ మున్సిపల్ చైర్మన్ బిక్కిరామలక్ష్మి గోవిందప్ప అభిజ్ఞను శాలువతో సన్మానించి అభినందించారు. తలారి అభిజ్ఞ తల్లితండ్రులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,వార్డు అధ్యక్షులు సూగేపల్లి నరేష్, దాసరి వెంకటేశులు, బసవరాజు, పూజారి నరేష్, డీలర్ మోహన్, తలారి ప్రతాప్, పూజారి గణేష్ పాల్గొన్నారు.

పాతచామలపల్లిలో రైతన్నా మీకోసం కార్యక్రమం

చిలమత్తూరు, నవంబర్ 28 ప్రభాతవార్త



పథకాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

చిలమత్తూరు మండలం పాతచా మలపల్లి గ్రామం లో శుక్రవారం రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. హిందూపురం ఎమ్మెల్యే, పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అన్నదాత సుఖీభవ, తదితర వాటి గురించి రైతులకు తెలియచేశారు. రైతుల సంక్షేమం కోసం రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని అధికారులు, నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కవితరాణి, తెదేపా కన్వీనర్ శ్రీనివాస్, జెఎస్‌పి కన్వీనర్ ప్రవీణ్, గౌరీశంకర్, విశ్వనాథ్‌రెడ్డి, భాస్కర్, మంజునాథ్, శివప్ప, గౌస్ బాషా, వెంకటేష్, రాజా, నారాయణస్వామి, ప్రవీణ్‌రెడ్డి, గంగప్ప, వినయ్‌యాదవ్, రఫీ, జగదీష్, బాబు, వ్యవసాయశాఖ అధికారులు విద్య, గౌతం, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

గుత్తిలో ఘనంగా జ్యోతిబాపూలే 135వ వర్ధంతి వేడుకలు

పూలే విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి, నవంబర్ 28 ప్రభాతవార్త

గుత్తిలో జ్యోతి బాపూలే 135వ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తి ఆర్ఎస్‌లోని జ్యోతి బాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సత్య శోధత్ సమాజ్ ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి విశాలాక్షి, పార్టీ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచు హుస్సేన్‌పీరా, రాష్ట్ర కార్యదర్శి సివి రంగారెడ్డి, కౌన్సిలర్లు వరద రాజులు, రమణ, ఖాజాఖాన్, అరవిందబాబు, నాయకులు మల్లికార్జున, అన్వర్, శివ, షఫీ, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

రాయదుర్గం పట్టణ సిపిఐ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం

రాయదుర్గం రూరల్ నవంబర్ 28 ప్రభాతవార్త

జనరల్ బాడీ సమావేశానికి హాజరైన కమ్యూనిస్టు పార్టీ సభ్యులు

నియోజకవర్గ కమ్యూనిస్టు పార్టీ సమితి జనరల్ బాడీ సమావేశం పట్టణ కార్యదర్శి రవికుమార్ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి మాట్లాడుతూ రాబోయే మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నందున పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు సర్పంచులుగా, మున్సిపాలిటీ కౌన్సిలర్లుగా పోటీ చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానంగా నీటి సమస్య, డ్రైనేజీ, వీధిలైట్లు సమస్యలను పరిష్కరించేందుకు పార్టీ శ్రేణులు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, గతంలో ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలలో సూపర్ సిక్స్ లో భాగంగా ఆడ బిడ్డ నిధి ద్వారా 19 ఏళ్ల నుండి 49 ఏళ్ల మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని,నిరుద్యోగ భృతి పతకం ద్వారా రూ.3000 ఇస్తామని ప్రగల్భాలు పలికారని వీటిని ప్రతి ఒక్కరు ప్రశ్నించాలని అన్నారు.గ్రామ వార్డు సచివాలయంలో సర్వర్లు పనిచేయడం లేదని ఇళ్ల పట్టాలకోసం ప్రజలు అవస్తలు పడుతున్నారని ప్రతి ఒక అర్జీని స్వీకరించి 4 లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు.గుమ్మగట్ట మండల రైతు కూలి సంఘం కార్యదర్శి తిప్పేస్వామి మాట్లాడుతూ మండలంలోని కలుగోడు,వెంకటంపల్లి,రంగచేడు,తాళ్లకెరె లో ఇంటి స్థలాల మంజూరు కోసం అర్జీలు ఇచ్చామని తాశీల్దార్ రజాక్ వలి అందరికీ మంజూరు చేయాలన్నారు.అలాగే మండలంలో ఎరువులు విపరీతంగా కొరత ఉందని వ్యవసాయ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ముగింపు సమయంలో చదమ్ కాంగ్రెస్ మాజీ సర్పంచ్ గారు 20 మందితో సిపిఐ పార్టీలో చేరారు అదేవిధంగా కనేకల్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఉండే రైతు కూలీ సంఘం నాయకులు లక్ష్మన్న తిప్పేస్వామి తో సహా 15 మంది సిపిఐ పార్టీలో చేరారు అదేవిధంగా పట్టణంలోని కృష్ణ సిపిఐ పార్టీలు చేరారు. రంగసముద్రం బొమ్మన్న మరియు ఓబన్నఓబన్న సిపిఐ పార్టీలు చేరారు వీరందరినీ కూడా జిల్లా నాయకులు రాయదుర్గం తాలూకా కార్యదర్శి నాగార్జున ఆధ్వర్యంలో ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంల్లో తాలూకా కార్యదర్శి నాగార్జున తిశి రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు, నరసింహులు,తిప్పేస్వామి,కనేకల్ మండల కార్యదర్శి గౌస్ పీరా, సహాయ కార్యదర్శి సర్మాస్ వలి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కోట్రేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారిఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపన్ను అడిగినందుకు సచివాలయ ఉద్యోగిపై దాడి...!

పోలీసులకు పిర్యాదు చేసిన సచివాలయ ఉద్యోగులు...!

ధర్మవరం, నవంబరు 28, ప్రభాతవార్త

విలేఖరులతో మాట్లాడుతున్న సచివాలయ ఉద్యోగులు

ఇంటిపన్ను అడిగినందుకు ఓ సచివాలయ ఉద్యోగిపై తల్లి, కొడుకులు దాడిచేసిన సంఘటన శుక్రవారం పట్టణంలోని గీతాగనర్ లో చోటు చేసుకుంది. బాధితుడు సచివాలయ ఉద్యోగి మంజునాథ్ మాట్లాడుతూ... పట్టణంలో గీతానగర్ లో ఇంటిపన్నుల వసూళ్ల కార్యక్రమంలో భాగంగా ఆటో ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో గీతానగర్లో కొళ్లాయి రిపేరు చేయించి రోడ్డుపై రాళ్లు అడ్డుగా వేశారు ఆ తల్లి కొడుకులు. ఈ క్రమంలో ఆటో ద్వారా సచివాలయ ఉద్యోగులు ఇంటిపన్నులను అడిగేందుకు వెళ్లగా రోడ్డుకు అడ్డంగా ఉన్న రాళ్లను తొలగించాలని సూచించారు. దీంతో పాటు మీరు కూడా ఇంటిపన్ను బకాయి చాలా ఉందని చెల్లించాలని సూచించారు. లక్ష్మీ, ఆమె కుమారుడు ప్రకాష్ లు సచివాలయ ఉద్యోగి మంజునాథ్ తో గొడవపడి ఆయనపై దాడి చేశారు. దీంతో సచివాలయ ఉద్యోగులు శుక్రవారం వన్ టౌన్ పోలీసు స్టేషన్లో పిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేపట్టారు.

రైతులకు యూరియా పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

యూరియా పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, నవంబర్ 28, ప్రభాతవార్త

రైతు కళ్లలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమనీ పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి ప్రాథమిక సహకార సొసైటీ కార్యాలయంలో శుక్రవారం సుమారు 140 మంది రైతులకు 280 బస్తాల యూరియాను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ,రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఈసారి వర్షాలు బాగా కురవడంతో అన్ని చెరువుల్లో నీరు సంవృద్ధిగా ఉన్నాయని రైతులు సకాలంలో పంటలు సాగు చేసుకుని బంగారు పంటలు పండించుకోవాలని సూచించారు. పంట సాగు చేసిన ప్రతి రైతుకు సరిపడే ఎరువులు ప్రభుత్వం వద్ద నిల్వలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రతి రైతుకు యూరియా ప్రభుత్వం సహకార సొసైటీల ద్వారా అందిస్తుందని పేర్కొన్నారు. ఒకొక్క యూరియా బస్తా ధర రూ.266.50ల ప్రభుత్వ రాయితీ తో ప్రభుత్వం రైతులకు అందజేస్తోందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును గుర్తు పెట్టుకోవాలని కోరారు.మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం అన్నారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో వ్యవసాయాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టారని గుర్తు చేశారు. రైతులకు అండగా నిలిచే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఎన్నికల ముందు టీడీపీ ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి ఏటా రూ.20 వేలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినందుకు ఇప్పటికే పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతులకు రెండు విడతలుగా ఒకొక్క రైతుకు రూ.14వేలు రైతు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి సహకార సొసైటీ అధ్యక్షులు ముమ్మునేని వెంకటరాముడు ,బ్యాంకు సీఈఓ రవిశంకర్ రెడ్డి ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన

పంచాయతీరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి

కనేకల్లు నవంబర్ 28 ప్రభాతవార్త

ఎమ్మెల్యేపై అనంతపురం అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత మేయర్ కు లేదు

రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి చేసింటే నగరం ఇలా ఉండేదా..?.. ఎమ్మెల్యే వాస్తవాలు చెబితే ఎందుకు అంత ఉలికిపాటు మేయర్ వసీంపై అర్బన్ టిడిపి నాయకుల ఆగ్రహం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి అర్బన్ నాయకులు

అనంతపురం నవంబర్ 28 ప్రభాతవార్త

పదవి దిగడానికి మేయర్ వసీం చాలా తొందర పడుతున్నారని ఆరోజు తొందరలోనే వస్తుందని.. అనంతపురం అర్బన్ టిడిపి నాయకులు అన్నారు. మేయర్ వసీం చేసిన వ్యాఖ్యలపై వారు శుక్రవారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిఎన్టి యుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, 13వ డివిజన్ ఇంచార్జ్ బండి కాశీ విశ్వనాథ్, టిడిపి నాయకులు రామలింగం, బెస్త వెంకట్, హరి తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని మేయర్ వసీం నిత్యం అబద్ధాలు చెబుతున్నారన్నారు. రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి చేసి ఉంటే నగరం ఇలా ఉండేదా అని నిలదీశారు. మీ డివిజన్ లో పరిస్థితి గురించి ఎమ్మెల్యే మాట్లాడితే ఎందుకు అంత ఎగిరెగిరి పడుతున్నావో అర్థం కావడం లేదన్నారు. మేయర్ స్థానంలో ఉండి కూడా నీ డివిజన్ కి ఏమి చేసుకోలేకపోయావన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల్లో ఏ రోజైనా ప్రజల సమస్యలు పట్టించుకున్నావా అని నిలదీశారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్ కు సంబంధించి ఎమ్మెల్యే మంత్రులను కలుస్తుంటే నీకెందుకు అంత కడుపుమంట అని ప్రశ్నించారు. జాతీయ రహదారి విస్తరణ పనులు ఎందుకు అంత వంకరగా తిరిగాయో సమాధానం చెప్పాలన్నారు. నీకు అంత చిత్తశుద్ధి ఉంటే టవర్ క్లాక్ వద్ద నీ భవనాన్ని ఎందుకు రోడ్డు వరకు వచ్చి కట్టుకున్నావని నిలదీశారు. మేయర్ చెప్పినట్టు అధికారులకు వినొద్దని ఎమ్మెల్యే ఎక్కడ చెప్పారో నిరూపించాలన్నారు. నీ చేతగానితనాన్ని ఎమ్మెల్యే పై ఎందుకు నెట్టుతున్నారన్నారు. కౌన్సిల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫైళ్లను అడ్డుకుంటూ ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తున్నారన్నారు. గతంలో కల్తీ మద్యం తాగి ఎంత మంది చనిపోయారో మీ ప్రభుత్వంలో అందరూ చూశారన్నారు. సామాజిక వర్గం అంటూ ఇప్పుడు ఎక్కడ లేని ప్రేమ చూపిస్తున్నారని.. గత వైసిపి ప్రభుత్వం లో ఎవరెవరికి పదవుల ఇచ్చారో అందరికీ తెలుసన్నారు. ఏ రోజైనా నువ్వు వైసిపి జెండా పట్టుకున్నావా అని ప్రశ్నించారు. కేవలం అనంత వెంకటరామిరెడ్డి ఇంటి వద్ద ఉండే కొంతమందికే పదవులు వచ్చాయని... ఈ విషయం వైసిపిలో ఎవర్ని అడిగినా చెప్తారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హాజయాత్రకు సాయం, ఇమామ్, మోజన్లకు వేతనాలు అలాగే నామినేటెడ్ పదవులు దక్కుతున్నాయన్నారు. వైసీపీకి అధికారం పోయాక.. నీకు మేయర్ పదవి భారంగా మారినట్టు ఉందని... ఒకసారి అవిశ్వాస తీర్మానం పెడితే మీ కార్పొరేటర్లు నిన్ను దించుతారని టిడిపి నాయకులన్నారు. మరోసారి ఎమ్మెల్యే గురించి జాగ్రత్తగా, ఆలోచించి మాట్లాడాలని మేయర్ వసీంకు టిడిపి నాయకులు హెచ్చరించారు.

జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు రెండు నెలల పొడిగింపు

అనంతపురము కలెక్టరేట్ నవంబర్ 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో రెండు నెలలు పాటు డిసెంబర్ 1 నుండి జనవరి ఒకటో తేదీ 2026 సంవత్సరం. జనవరి 31 వరకు లేదా నూతన అక్రెడిటేషన్ లు జారీ ప్రక్రియ పూర్తి వరకు ఏది ముందు జరిగితే అప్పటి వరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్ విశ్వనాథన్ ఐఏఎస్ శుక్రవారం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ప్రస్తుతం నవంబర్ 30వ తేదీ నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే డిసెంబర్ 1 నుండి 2026 జనవరి 31 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని, సంబంధిత మీడియా యాజమాన్యం వారు వారి సంస్థలో పని చేయుచున్న జర్నలిస్టుల వివరాలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, అనంతపురము వారి కార్యాలయంలో వీలైనంత తొందరగా అందచేయాలని అనంతపురము జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.

విజయవంతంగా ముగిసిన అటల్ టికరింగ్ ల్యాబ్ ఉపాధ్యాయుల శిక్షణ

ఉపాధ్యాయులకు వివరిస్తున్న డిఇఓ ప్రసాద్‌బాబు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త

ఈ నెల 26 నుంచి స్థానిక జిల్లా సైన్స్ సెంటర్‌లో నిర్వహిస్తున్న అటల్ టికరింగ్ ల్యాబ్ ఉపాధ్యాయుల మూడు రోజుల శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఇందులో అటల్ టికరింగ్ ల్యాబ్ నిర్వహణ, నిధుల నిర్వహణ, ప్రాజెక్టుల తయారీ, ల్యాబ్ మెటీరియల్ వాటి వినియోగంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న అటల్ టికరింగ్ ల్యాబ్‌లు సద్వినియోగం చేసుకుని విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించాలని డిఈఓ ప్రసాద్‌బాబు తెలియజేశారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలవైపు ఎదిగేలా ఈ ల్యాబ్‌లు ఎంతో ముఖ్య భూమిక పోషిస్తాయని జిల్లా సైన్స్ అధికారి తెలిపారు.

క్షయ నివారణపై అవగాహన సదస్సు

- పౌష్టికాహారం ఆవశ్యకతను వివరించిన జిల్లా టీబీ సెంటర్ అధికారులు

మాట్లాడుతున్న అధికారులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త

ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన గంగలకుంటలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో శుక్రవారం క్షయ (టిబి) వ్యాధి, పోషకాహారంపై విస్తృత ంగా అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా టీబీ సెంటర్ నుండి సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్ వైజర్ ఎస్. శ్రీనివాసులు, టీబీ హెల్త్ విజిటర్ టి.డి.జయవర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్షయ వ్యాధి లక్షణాలు, అది సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామస్తులకు, విద్యార్థులకు వివరించారు. వ్యాధి నివారణలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. జంక్ ఫుడ్‌పై సాంస్క ృతిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె.భార్గవి, జి.మానస, జి.రేష్మ పాల్గొన్నారు. వీరి పర్యవేక్షణలో 50 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

ఔషధ మొక్కలను సాగు చేద్దాం.. లాభాల బాటనడుద్దాం

సీనియర్ సైంటిస్ట్ జ్ఞానేశ్వర్

రైతులకు ఔషధ,సుగంధ విత్తనాలను పంపిణీ చేస్తున్న అధికారులు

ఆత్మకూరు నవంబర్ 28 ప్రభాతవార్త

ఔషధమొక్కల పెంపకం సాగుపై దృష్టి సారించి లాభాల బాటనడుద్దామని సుగ ంధ,ఔషధ మొక్కల సంస్థ సీనియర్ సైంటిస్ట్ జ్ఞానేశ్వర్ రైతన్నలకు పిలుపునిచ్చారు.సిఐఎంఏపి రా ష్ట్ర నోడల్ అధికారి కోటేష్‌కుమార్ ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల పరిధిలోని ముట్టాల గ్రామంలో సిఎస్ఐఆర్ కేంద్రీయ ఔషధ,సుగంధ మెక్కల సంస్థ ఔషధ,సుగంధ మొక్కల సాగుపై శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీపియర్ సైంటిస్ట్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రైతులు ఆహార ధాన్యాలతో పాటు ఔషధ మొక్కల పెంపకం సాగుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.దేశంలో నాలుగు చోట్ల సుగంధ మొక్కల సంస్థ పరిశోధన కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు.ఔషధ,సుగంధ మొక్కలు సాగు చేయడం రైతులకు లాభాదాయకమని,రైతు ఒక్కసారి పంట వేస్తే నాలుగైదు ఏళ్లు కోతలు వస్తాయని తెలిపారు.ప్రతిసారి పంట మార్పిడి చేయాల్సిన అవసరం లేదని,ప్రతి ఐదేళ్లు ఒకమారు పంట మార్పిడి చేస్తే సరిపోతుందన్నారు. అనంతపురం పరిసరాల ప్రాంతాల్లో నిమ్మగడ్డి,కృష్ణ తులసి, జరీనియం,కాశగడ్డి(పామరోజ) సాగుకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు.ఈ పంటలు బహు వార్షిక పంటలన్నారు. నిమ్మగడ్డి నుంచి లభ్యమైయ్యే సుగంధ తైలంలో సిట్రాల్ అనే రసాయనం ఉంటుందని,ఈ తైలాన్ని సబ్బులు,సుగంధ పదార్థాల తయారీలో ఉపయోగస్తారన్నారు. రైతన్నలు ఎప్పుడు సంప్రాదాయ పంటలే కాకుండా అవసరాన్ని బట్టి పంట మార్పిడి,లాభాదాయ పంటల వైపు మక్కువ చూపాని రైతులకు తెలియజేశారు.ఔషధ,సుగంధ పంటలు పండించి లాభాదాయక వ్యవసాయ చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఔషధ,సుగ ంధ సంస్థ అధికారులు టెక్నికల్ ఆఫీసర్ రంజిత్‌కుమార్,రాజేంద్రప్రసాద్,దామోదర్ గౌడ్,ప్రాజెక్టు అసిస్టెంట్స్ వెంకటేసు,భరత్,పాపంపల్లి,ముట్టాల,గొరిదిండ్ల గ్రామాల రైతులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

లింగ సమానత్వంపై అవగాహన పెంపొందించుకోవాలి: ఐకేపి ఏపిఎం నల్లప్ప

ర్యాలీ చేపడుతున్న గ్రామైక్య సంఘాల సభ్యులు.

పామిడి, నవంబర్ 28 ప్రభాతవార్త

లింగ సమానత్వంపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని ఐకేపి ఏపిఎం నల్లప్ప పిలుపునిచ్చారు. జెండర్ సమానత్వం కోసం జాతీయ ప్రచారంలో బాగంగా శుక్రవారం పట్టణంలోని జ్యోతీ మండల సమాఖ్య కార్యలయం నుండి ర్యాలీ చేపట్టిన గ్రామైఖ్య సంఘాల సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు మానవహారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఐకేపి ఏపిఎం నల్లప్ప మాట్లాడుతూ స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమే అని అన్నారు. సమాజంలో లింగ సమానత్వం సాతనకు కృషి చేయాల్సిన బాద్యత మనందరిపై ఉందన్నారు. స్త్రీ పురుషుల సమానత్వంపై జాతీయ స్థాయిలో ప్రచారానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం వివక్ష ఉన్నచోట అవగాహన కల్పిస్తూ చైతన్య పరచాలని ఆదేశించటం జరిగిందన్నారు. సమాజంలో స్త్రీ పురుషులిద్దరూ సమాన మేనన్న భావన కల్పించటానికి ఎక్కడికక్కడ ర్యాలీలతో ప్రచారం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో సిసిలు సుబ్బరాయుడు, ఓబులేసు, పార్వతి, జనరల్ సీఆర్‌పి రమాబాయి, ఆకౌంటెంట్ నాగమణి, ఆనిమేటర్స్ పాల్గొన్నారు.

సాధికారత కోసం ఉద్యమించిన గొప్ప వ్యక్తి పూలే

- బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్ బాబు

జ్యోతిబా పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, నవంబర్ 28 ప్రభాతవార్త

సాధికారత కోసం ఉద్యమించిన గొప్ప వ్యక్తి జ్యోతిబా పూలే అని బీసీ సంక్షేమ సంఘం జల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉన్న ఆయన విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కొరకు ఎంతో పాటుపడిన మహనీయ వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే అని, మహిళా విద్య కోసం, సాధికారత కోసం ఉద్యమించిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి ఎస్ఆర్.నాగభూషణం, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ అనిల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, జిల్లా సెక్రటరీ కోటి రామాంజి, జిల్లా బీసీ విద్యార్థి అధ్యక్షుడు కేశవ్ కుమార్, విద్యార్థి నగర అధ్యక్షుడు భరత్ యాదవ్, గురు, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌లో వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి

- ఎంపిడిఓ భాస్కర్

రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, నవంబర్ 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్దమట్ల గొంది గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపిడిఓ భాస్కర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను తనిఖీ చేసి పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎమ్మెల్యే బండారు శ్రావణి ప్రజా దర్బార్‌లో వచ్చిన సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మట్ల గొంది గ్రామంలో స్మశాన వాటికకు స్థలం పరిశీలనకు వచ్చినట్లు ఆయన తెలిపారు. అనంతరం మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం కింద నిర్మిస్తున్న గొరెల షెడ్డును ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

స్మశాన వాటికకు దారిని పరిశీలిస్తున్న దృశ్యం

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలి

- హిందూపూరం ఎంపి పార్థ సారథికి విన్నవించిన శ్రీసత్యసాయి జిల్లా శాఖ నేతలు

ఎంపికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త

ఇప్పటికే అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులు ఖచ్చితంగా టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ క్వాలిఫై కావాలనే సుప్రీంకోర్టు తీర్పును సవరించాలని విద్యా హక్కు చట్టంలోని క్లాజులు సంస్థ నిర్మాణం మార్పు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కేంద్ర పిలుపు మేరకు శుక్రవారం హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థ సారథికి యు.టి.ఎఫ్. పూతలే శ్రీ సత్య సాయి జిల్లా శాఖ పక్షాన రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో అనంతపురంలో ప్రాతి నిద్యం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా దేశంలో పనిచేస్తున్న అందరూ ఉపాధ్యాయులు టెట్ పరీక్ష రాసి క్వాలిఫై అవ్వాలని రెండు సంవత్సరాల లోపు అలా క్వాలిఫై కాకపోతే ఆ ఉపాధ్యాయులను సర్వీస్ నుండి తొలగించాలని విద్యాహక్కు చట్టంలోని క్లాజ్ 23(1) ప్రకారం సుప్రీంకోర్టు తీర్పునివ్వడం జరిగినది ఈ తీర్పు వలన దేశం మొత్తం మీద లక్షలాదిమంది ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి తలెత్తిందన్నారు. ఈ సందర్భంగా యూటిఎఫ్ నాయకులతో హిందూపురం ఎంపి పార్థ సారథి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి టెట్ మినహాయింపు జరిగేలా నా వంతు కృషి చేస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, ప్రధానకార్యదర్శి సుధాకర్, జిల్లా కార్యదర్శులు ఈ.నారాయణ స్వామి, రామకృష్ణా నాయక్, నాయకులు రవీంద్రనాథ్, నబీ, రామాంజినేయులు, రామకృష్ణ, వినయ్‌కుమార్, కృష్ణ తేజ, నాగి రెడ్డి, ఆంజనేయులు, రామకృష్ణ, సాయినాథ్ రెడ్డి, రాజశేఖర్, కుళ్లాయప్ప, బాలగుండ్ల, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యలో సంస్కరణలకు శ్రీకారంచుట్టిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే

జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాళలు వేసి నివాళులర్పిస్తున్న శైలజనాథ్

బుక్కరాయసముద్రం నవంబర్ 28 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటాలు చేసిన సామాజిక ఉద్యమకారుడు మహాత్మాజ్యోతిరావు పూలే అని నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగ శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యలయం వద్దఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి శైలజనాథ్ పూలమాలువేసి నివాళు లర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నమస్కరించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ మహిళల చదువు నేరంగా భావించి చదువులకు దూరంగా పెట్టిన రోజుల్లో మహిళలకు చదువు చెప్పిన వారిని ఆదర్శంగా నడిపిన సంస్కర్త జ్యోతిరావు పూలే,తన సతీమణి సావిత్రి బాయిని చదివించి ఈ దేశపు మొదటి మహిళా టీచర్‌గా నిలబెట్టిన దార్శకుడు ఆయన,పూలే ఆశయాలను ఆచరణలో పెడుతూ బీసీలను బ్యాక్‌బోన్ క్లాస్‌లుగా గుర్తించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి,గువ్వల పెద్దవెంకటరెడ్డి, ముత్యాలు శీనా,నందినేని మల్లి,పూల నారాయణస్వామి, పురుషోత్తం, పెద్దకొండయ్య, జడ్పిటీసీ నీలం భాస్కర్,సర్పంచు పార్వతి,ముసలన్న,ఉట్టి కాటమయ్య, వడియంపేట అంజి, రంగారాయల్, బిసి మండల అధ్యక్షులు చెరుకూరి ఆదినారాయణ,అన్నేరి ఆదినారాయణ,జయరామిరెడ్డి,నిమ్మల భాస్కర్,నాగలింగాతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యసేవలపై నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవు

- ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి

- ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

పీహెచ్‌సి రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీపీ భోగాతి.

పామిడి, నవంబర్ 28 ప్రభాతవార్త

వైద్యసేవలపై నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి హెచ్చరించారు. మండల పరిదిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి ఆకస్మిక చేశారు. పీహెచ్‌సి రికార్డులను, వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. పీహెచ్‌సిలో వైద్యులు అందుబాటులో ఉండాలని విధుల పట్ల అలసత్వం వద్దంటూ రోగులకు అందుతున్న వైద్యసేవలు అందకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా.. అంటూ ఆరా తీశారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని అన్నారు. పరిసరాల పరిశుభ్రతపై సిబ్బందికి తగు సూచనలు చేస్తూనే పరిశుభ్రతను పెంపొందించి ప్రజారోగ్యాల పరిరక్షణకు కృషి చేయాలని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి తెలియజేశారు. ఈకార్యక్రమంలో పీహెచ్‌సి వైద్యలు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రేడ్ 6 నుంచి గ్రేడ్5 గా పదోన్నతి కల్పించిన వారికి కౌన్సిలింగ్

అనంతపురం రూరల్, నవంబర్ 28 ప్రభాతవార్త

ఉమ్మడి అనంత జిల్లాలోని 120 మంది గ్రేడ్ 6 పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ లో గ్రేడ్6 నుంచి గ్రేడ్5 పంచాయతీ కార్యదర్శి లు గా పదోన్నతి జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ కల్పించడంతో శుక్రవారం వీరికి జిల్లా పంచాయతీ ఆఫీసులో డీపీవో నాగరాజునాయుడు కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని అయన తెలిపారు.

కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న డిపిఓ ←

మహాత్మా జ్యోతిబాపూలే మహిళల విద్య కోసం ఎనలేని కృషి చేసారు

- బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహానుభావులు మహాత్మ జ్యోతిబాపూలే,ఆదర్శనీయులు.

మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

అనంతపురము రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త

మహాత్మా జ్యోతిబాపూలే మహిళల విద్య కోసం ఎనలేని కృషి చేసారనీ, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహానుభావులు మహాత్మ జ్యోతిబాపూలే ఆదర్శనీయులు అని టిడిపి నాయకుడు కమ్మూరు నాగరాజుపేర్కొన్నారు.శుక్రవారం ఉదయం మహాత్మా జ్యోతిబా పూలే 135వ వర్ధంతి సందర్భంగా అనంతపురము నగరంలోని జిల్లా పరిషత్ ప్రాంగణంలో శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి టిడిపి నాయకుడు కమ్మూరు నాగరాజు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమ్మూరు నాగరాజు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే మహారాష్ట్రలో జన్మించి భారత దేశంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. స్త్రీలకు విద్య అవసరాన్ని గుర్తించి ఆ దిశగా ఎనలేని సేవ చేసిన మహా మనిషి జ్యోతిబాపూలే అని తెలిపారు. ఆనాటి సామాజిక పరిస్థితులు నేపథ్యంలో సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి అన్నారు. మన జిల్లాలో ఇప్పటికీ కొన్ని చోట్ల బాల్య వివాహాలుజరుగుతున్నాయని, జ్యోతిబా పూలే ఇచ్చిన ఆశయాలను, ఆదర్శాలను ప్రజలందరూ అర్థం చేసుకొని, జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా, మహిళా విద్యపై దృష్టి సారించి అందరినీ విద్యావంతులను చేయాలని వారు కోరారు. భారతదేశ చరిత్రలో సామాజిక సంస్కరణలకు జ్యోతిబాపూలే ఆద్యుడని తెలిపారు. సమాజంలో అణగారిన వర్గాలు కూడా ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చెందాలని అందరి సమానత్వం కోసం కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

- ఎంపీడీఓ దివాకర్

ఎంపీడీవో దివాకర్

అనంతపురం రూరల్, నవంబర్ 28 ప్రభాతవార్త

అనంత రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 29 వ తేది శనివారం సర్వసభ్య సమావేశం ఎంపిపి వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని కావున మండలంలోని ఎంపిటిసిలు, జెడ్స్ టిసి, సర్పంచులు, మండల స్థాయి అధికా రులు, పంచాయితీ కార్యదర్శులు అందరు హాజరు కావాలని ఎంపిడిఓ దివాకర్ తెలిపారు. అదే విదంగా పంచాయతీ కార్యదర్శులు గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలకు సమాచారం తెలియజేసి వారు సకాలంలో సమావేశానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

రక్తదానం చేద్దాం ప్రాణదాతలు అవుదాం

రక్తదానం చేసిన సాకే రాజాను అభినందిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, నవంబర్ 28 ప్రభాతవార్త

అనంతపురంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం నందు ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి సాకే రాజా తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం నాడు స్వచ్ఛంద రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకుల సుంకర రమేష్ మాట్లాడుతూ స్వచ్ఛంద రక్తదానంలో యువత ముందుకు రావాలని తమ పుట్టిన రోజులు సమయాలలో తమ బంధుమిత్రుల పుట్టినరోజు సందర్భంగా స్వచ్ఛంద రక్తదానం చేసి మరో ముగ్గురికి ప్రాణదాతలు అయ్యే అవకాశాన్ని పొందాలన్నారు. సాకే రాజ స్వచ్ఛంద రక్తదానం చేసినందుకుగాను ప్రత్యే కంగా జన్మదిన శుభాకాంక్షలు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు ఎస్ఆర్ ఎడ్యుకేషన

04ATP13_04ATP13.qxd 28-11-2025 PM 10:02 Page 1

ప్రజా గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీలకు తక్షణం పరిష్కారం చూపండి -ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, నవంబర్ 28, ప్రభాతవార్త

నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఆ సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. ఈ ప్రజా గ్రీవెన్స్ కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజవర్గ సమస్యలపై ప్రజా గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో తమ బాధ్యతలు నిర్వర్తించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు . ఒక గ్రీవెన్స్ లో ఇచ్చిన అర్జీలు మళ్ళీ రిపీట్ కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎక్కువుగా గ్రీవెన్స్ లో రెవిన్యూ సమస్యలపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని వీటికి తక్షణం శాశ్వత పరిష్కారం చూపాలని రెవిన్యూ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ గ్రీవెన్స్ కు ఎక్కువుగా సక్రమంగా లేదని ,కొత్త సీసీ రోడ్లు కావాలని నూతన పెన్షన్లు ,పక్కా గృహాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి పలువురు లబ్ధిదారులు అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రభుత్వ అధికారులు కొత్త చెరువు,బుక్క పట్నం,పుట్టపర్తి మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు,ఆర్ డబ్యు ఎస్,పంచాయతీరాజ్ , వ్యవసాయ అధికారులు,ఉద్యానవన,డిపీ,డ్వామా,డిఆర్ డీఏ వెలుగు, హౌసింగ్ అధికారులు,ప్రజా ప్రతినిధులు,అర్జిదారులు,పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి జ్యోతిరావు పూలే

- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 28 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి జ్యోతిరావు పూలే అని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని వైసిపి జిల్లాకార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జడ్పిచైర్మన్‌బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, బిసిసెల్‌జోనల్ అధ్యక్షులు ఎంఎస్.గౌడ్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ..జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన సామాజిక ఉద్యమకారుడని కొనియాడారు. మహిళలు అన్ని విభాగాల్లో అభివృద్ధి కావాలని ఆకాంక్షించి మహిళా విద్యకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. జ్యోతిరావు పూలే చూపిన మార్గంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో మహిళల విద్యతోపాటు బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధి కోసం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసి బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ విద్యను దూరం చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. జ్యోతిరావు పూలే చూపిన మార్గంలో పయనించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాలి అని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వైసిపి నేతలు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

కుర్లపల్లి పాఠశాల అభివృద్ధికి నారా బ్రాహ్మణి రూ.15 లక్షలు మంజూరు

సోలార్ ప్యానల్‌ను పరిశీలిస్తున్న నారా బ్రాహ్మణి , గ్రామస్తులతో మాట్లాడుతున్న నారా బ్రాహ్మణి

లేపాక్షి, నవంబర్ 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని కుర్లపల్లి గ్రామ పాఠశాల అభివృద్ధికి హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కుమార్తె, హెరిటేజ్ సంస్థ నిర్వాహకురాలు నారా బ్రాహ్మణి 15 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఆమె కుర్లపల్లి ప్రాథమిక పాఠశాలతో పాటు లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంను సందర్శించారు. కుర్లపల్లి పాఠశాల భవన మరమ్మతులు కాంపౌండ్ వాల్, రంగులు వేసేందుకు 15 లక్షల రూపాయలను మంజూరు చేశారు. అనంతరం లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంను ఆమె సందర్శించారు. విద్యాలయంలో 8 లక్షల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్యానల్‌ను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలో నాగరాజు, కుళ్లాయప్ప జెఎన్‌వి ప్రిన్సిపాల్ నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేచి చూశారు..వేటు వేశారు..!

- సీఐ ఈరన్నను వీఆర్‌కు పంపిన అధికారులు - ఉన్నతాధికారుల చర్యలపై సర్వత్రా హర్షం

యాడికి(తాడిపత్రి), నవంబరు28, ప్రభాతవార్త:

తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోని యాడికి యూపీఎస్ సీఐ ఈరన్నను వీఆర్‌కు పంపుతూ జిల్లా పోలీసు ఉన్నతాధికారులు బుధవారం రాత్రి ఆదేశాలు జారీ చేశారు. దీంతో గురువారం సీఐ ఈరన్న ఎస్సై వెంకటరమణయ్యకు బాధ్యతలు అప్పగించి వెళ్లిపోయారు. గతేడాది ఆగస్టు 21న యాడికి సీఐగా బాధ్యతలు చేపట్టిన ఈరన్నను 15 నెలలకే ఉన్నతాధికారులు కదలించడం పట్ల సర్వత్రా చర్చ కొనసాగుతోంది. ఆయన బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల నుంచే 'సమర్పించుకుంటే చాలు' అన్నట్లు వ్యవహరిస్తూ, స్టేషన్‌కు వచ్చే ప్రజలతో, పాత్రికేయులతో దురుసుగా ప్రవర్తిస్తూ అపఖ్యాతిని మూట గట్టుకున్న సీఐపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఆయన అవినీతి చర్యలతో పోలీసు ప్రతిష్ఠ మసకబారడంతో నిఘా కళ్లు వేయడం, ఆయనలో మార్పు కోసం అటు అధికారులు, ఇటు పోలీసులు ఎదురు చూసినా ప్రయోజనం లేకపోవడంతోనే వేటు పడినట్లు తెలుస్తోంది. ఆయన అవినీతికి సంబంధించిన కొన్ని ఆధారాలు లభించినా వేచిచూసే ధోరణితో ఉన్నతాధికారులు వ్యవహరించడం, సంపాదనే సర్వస్వం అన్నట్లు ఆయన తీరు మార్చుకోకపోవడంతోనే వీఆర్‌కు పంపడమే మార్గమని అధికారులు భావించినట్లు సమాచారం. ఇటీవల వార్షిక తనిఖీలకు వచ్చిన ఎస్పీ జగదీష్ యాడికి స్టేషన్‌లోని దస్త్రాల నిర్వహణ, ప్రజలతో, పాత్రికేయులతో ఆయన వ్యవహరిస్తున్న తీరు, ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణల పట్ల తీవ్ర అసహనం, అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఓ యువతి అదృశ్యం కేసులో రూ. 80 వేలు వసూలు చేయడం, అది తీవ్ర చర్చనీయాంశంగా మారడం, దీనిపై నియోజకవర్గ ప్రజా ప్రతినిధి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం, ఆ సొమ్మును తిరిగి ఆ యువతి తండ్రికి ఇచ్చేయడం వంటి వరుస సంఘటనలను పోలీసు ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించి సీఐపై వేటు వేసినట్లు పోలీసు వర్గాల్లో చర్చసాగుతోంది.

వీఆర్‌కు వెళ్లిన సీఐ ఈరన్న

- ఆ నలుగురు..!

సీఐని వీఆర్‌కు పంపడంతో ఆయనకు వెన్నుదన్నుగా నిలిచిన ఇద్దరు సిబ్బంది వెన్నులో కూడా వణుకు పుడుతున్నట్లు, తమపై ఎక్కడ విచారణ చేపడతారోనని వారు బేంబేలెత్తుతున్నట్లు ఇతర సిబ్బంది చర్చించుకుంటున్నారు. ఈ ఇద్దరు సిబ్బందితో పాటు మరో ఇద్దరు దళారులు కూడా ఈ స్టేషన్‌కు చెడ్డపేరు తేవడంలో ప్రధాన పాత్ర పోషించారని తెలుస్తోంది. కేసుల నిమిత్తం వచ్చే బాధితులు, నిందితుల నుంచి చాకచక్యంగా మామూళ్లు వసూలు చేసి ఆ అధికారికి అందజేసేవారని, ఈ విషయం మండలంలో బహిరంగ రహస్యమేననే వాదనలు వినిపిస్తున్నాయి. ఇటీవల కోనలో జరిగిన బాల్య వివాహాన్ని అడ్డుకోవడంలోనూ, యాడికి సర్పంచి కుటుంబ సభ్యులకు సంబంధించిన ఎఫ్ఐఆర్ అందించడంలోనూ, డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనాల విడుదలలోనూ ఆ ఇద్దరు చేతివాటం ప్రదర్శించి వేలకు వేలు లాగినట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రక్షాళన ప్రారంభించిన ఉన్నతాధికారులు అవినీతి మరకలను తొలగించి ఈ స్టేషన్‌కు పూర్వ వైభవం తెస్తారని మండల వ్యాప్త ప్రజలు ఎదురు చూస్తున్నారు.

ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదు

-రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం
-రైతన్నా మీకోసం కార్యక్రమాలు అంతా బోగస్
-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్

గుంతకల్లు, నవంబర్ 28 ప్రభాతవార్త

రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నదాత సుఖీభవ కింద కేంద్రం 2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం 5 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేస్తూ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. అరటి, బత్తాయి, దానిమ్మ, పప్పుశనగ, మొక్కజొన్న, పత్తి తదితర పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించలేక పోయిందన్నారు. తీవ్రంగా నష్టపోయిన రైతులు సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రైతులను విస్మరిస్తూ ప్రైవేటు, కార్పోరేట్ శక్తులకు ప్రభుత్వాలు కొమ్ముకాస్తున్నాయని విమర్శించారు. గుత్తి మండలంలోని బేతాపల్లి వద్ద సోలార్‌ప్రాజెక్టుకోసం 400ఎకరాలు ధారాదత్తం చేయడమే నిదర్శనమన్నారు. అంతేకాకుండా రైతుల నుండి అధికారులు బలవంతపుసేకరణచేసేలాప్రభుత్వం ఒత్తిడితెస్తోందన్నారు. రైతన్నా మీకోసం లాంటి కార్యక్రమాలు అంతాభోగస్ అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈసమావేశంలో నాయకులు గోవిందు,మహేష్, పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులుయాదవ్, నాయకులు ఈశ్వరయ్య, పాల్గొన్నారు.

చేనేతల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది...!

ధర్మవరంలో జేఆర్ సిల్క్, జానకి హ్యాండ్లూమ్స్‌ను సందర్శించిన కలెక్టర్ శ్యాంప్రసాద్.



పవర్ లూమ్ మగ్గాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ధర్మవరం,నవంబరు 28,ప్రభాతవార్త

ధర్మవరంలోని జేఆర్ సిల్క్స్ మరియు జానకి హ్యాండ్లూమ్స్ యూనిట్లను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన పవర్లూమ్స్ యంత్రాల పనితీరును, పట్టు చీరల తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... చేనేతరంగం అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలు సమర్థంగా వినియోగించుకుని చేనేత కార్మికులు అభివృద్ధి చెందాలని సూచించారు. ధర్మవరంలో పట్టు చీరల తయారీకి ఉన్న ఖ్యాతిని మరింత పెంచేందుకు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని యాజమాన్యానికి ఆదేశించారు.అదే విధంగా చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలు, మార్కెట్ అవకాశాలు, ఉత్పత్తి ప్రోత్సాహానికి అవసరమైన ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై వివరంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళి సంక్షేమ శాఖ అధికారి రామకృష్ణ, జేఆర్ సిల్క్స్ యాజమాన్యం మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీను బలోపేతం చేయడమే లక్ష్యం

-ఏఐసీసీ అబ్సర్వర్, కర్నాటక మాజీ మంత్రి టి.పి.పరమేశ్వర నాయక్

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ అబ్సర్వర్, కర్నాటక మాజీ మంత్రి టి.పి.పరమేశ్వర నాయక్

ఉరవకొండ, నవంబరు 28 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీను సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని ఏఐసీసీ అబ్సర్వర్, కర్నాటక మాజీ మంత్రి టి.పి.పరమేశ్వర నాయక్ అన్నారు. ఏఐసీసీ ఆదేశాలతో సంఘటన్ సృజన్ అభియాన్ (ఎస్ఎస్ఏ) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉరవకొండ పట్టణంలోని దేవాంగ కళ్యాణమండపంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి సమావేశానికి ఆయనతోపాటు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పఠాన్ మహమ్మద్ అలీఖాన్, బళ్లారి డీసీసీ ఉపాధ్యక్షులు రామ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా టి.పి.పరమేశ్వరనాయక్ మాట్లాడుతూ పార్టీ ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు వై.మధుసూదన్‌రెడ్డి పనితీరు గూర్చి ఆరా తీశారు. జిల్లా అధ్యక్షుడిగా ఆయనే ఉండాలా లేక మార్పు అవసరమా అని పార్టీ శ్రేణుల అభిప్రాయం సేకరించగా అందరూ ముక్తకంఠంతో వై.మధుసూదన్‌రెడ్డినే కొనసాగించాలని కోరారు. దీంతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకు కార్యకర్తలే బలమని ప్రతిఒక్కరి అభిప్రాయాలను పరిగణిలోకి అందుకు అనుగుణంగానే నడుచుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోనియా శీనా, ఉపాధ్యక్షులు బ్యాళ్ల శివప్రసాద్, జిల్లా కేకేసీ అధ్యక్షులు హణిగి అబ్బాస్ రహిమాన్, టౌన్ అధ్యక్షుడు టి.సుధాకర్, నాయకులు చంద్ర, లోకేష్, రవి, హరి పాల్గొన్నారు.

కేబుల్ వైరు చోరీ దొంగలను పట్టుకున్న గ్రామస్తులు

- పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు

రామగిరి, నవంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని ఆర్.కొత్తపల్లి గ్రామంలో కేబుల్ వైరు చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను గ్రామస్తులు శుక్రవారం సాయంత్రం పట్టుకుని పోలీసులకు అప్పగించారు. గ్రామ సమీపంలోని తోటలో ఇద్దరు దొంగలు కేబుల్‌వైరు చోరీ చేస్తుండగా రైతులు గమనించి వారిని పట్టుకునే ప్రయత్నం చేశారు. వారు రైతులపై తిరగబడి దాడి చేసేందుకు ప్రయత్నించారు. గ్రామంలో మరికొందరు రైతులు ఈ విషయం తెలిసి సంఘటనా స్థలానికి వెళ్లగా వారిలో ఒకరు పరారు కాగా ఒకరిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. దాదాపు ఏడాది నుంచి తరచూ మోటార్ల కేసుబల్ వైర్లు చోరీ జరుగుతున్నాయని ప్రస్తుతం దొంగలు దొరికారని గ్రామస్తులు తెలిపారు. వీరిపై చర్యలు తీసుకుని చోరీ చేసిన కేబుల్ వైర్లను రికవరీ చేసి న్యాయం చేయాలని పోలీసులను గ్రామస్తులు కోరారు.

జగన్ మోసపూరిత మాటలను నమ్మవద్దు

- సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ - ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, నవంబర్ 28 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అపద్దాలు చెప్పడంలో దిట్ట అని ఆయన మోసపూరిత మాటలను ప్రజలు నమ్మవద్దంటూ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ వాటర్ ట్యాంక్ ఆవరణంలో 4, 5, 6, 7, 8, 31వ వార్డులకు సంబంధించి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి 18 నెలల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రజలు తమ హక్కులను కాపాడటంతోపాటు, సమస్యలను పరిష్కారం కోసం ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఎంతో చిత్తశుద్ధితో నిర్వహిస్తోందని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఇటీవల ప్రముఖ ప్రసిద్ధి గాంచిన సత్యసాయిబాబా శత జయంతి సందర్భంగా అధికారులు అందుబాటులో లేకపోవడంతో ప్రజా దర్బార్ నిర్వహించలేదని, ఇక నుంచి ప్రతి శుక్రవారం నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ప్రజా దర్బార్‌లో వచ్చే దరఖాస్తులు కొన్ని ఆర్థిక పరమైన నిర్ణయాలు ఉంటాయని అటువంటి వాటిని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆమోదించాల్సి ఉంటుందన్నారు. మిగిలిన పరిపాలన అంశాలను ఇక్కడే పరిష్కారం అయ్యే దరఖాస్తులను ఆ శాఖ అధికారులకు ఆదేశించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ప్రజల నుంచి అర్జీలను తీసుకోవడమే కాకుండా వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరించి రెండో సారి ప్రజా దర్బార్‌కు రాకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా బాహుద్దీన్, వైస్ చైర్మన్‌లు రాజశేఖర్ ఆచారి, స్వచ్ఛాంధ్ర మిషన్ డైరెక్టర్ పర్వీన్‌భాను, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, తహశీల్దారు మురళీకృష్ణ, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్షాన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

ప్రజా దర్బార్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

గుత్తిలో అదృశ్యం...ఎర్రతిమ్మరాయుని చెరువులో మృతురాలిగా లభ్యం

-కేసు దర్యాప్తు గుత్తి పోలీసులా....లేక గుంతకల్లు పోలీసులా ?

అదృశ్యమైన విజయలక్ష్మి (ఫైల్‌ఫోటో), ఎర్రతిమ్మరాయునిచెరువులో మృతురాలిగా అగుపించిన దృశ్యం

గుత్తి, నవంబర్ 28 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి ఆర్ఎస్‌కు చెందిన విజయలక్ష్మి (54) అనే మహిళ బుధవారం అదృశ్యమై చివరకు గుంతకల్లు రూరల్ ఎర్రతిమ్మరాయుని చెరువులో మృతదేహంగా శుక్రవారం లభ్యమయ్యింది. వివరాలు ఇలా ఉన్నాయి. లేట్ రామాంజనేయరెడ్డి భార్య అయిన విజయలక్ష్మి బుధవారం తన ఇంటి నుండి బయటకు వెళ్ళింది. గురువారం ఉదయం వరకు ఆమె ఇంటికి రాకపోవడంతో కుమారుడు లక్ష్మీకాంతరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అర్బన్ సిఐ రామారావు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్‌బాబు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం ఆమె సంచరించిన ప్రాంతంలో ఓ పొలంలో బీరు బాటిళ్లు, రక్తపు మరకలు అగుపించాయి. దీంతో సిఐ రామారావు, ఎస్ఐ సురేష్‌బాబులు అనంతపురం నుండి డాగ్ స్క్వాడ్, మరియు క్లూస్ టీంలను రప్పించి పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఫలితం శూన్యమైంది. ఈ నేపథ్యంలో ఆమె మృతదేహం ఎర్రతిమ్మరాయుని చెరువులో మృతదేహంగా బయటపడింది. ఆమె ముఖం పూర్తిగా ఉబ్బిపోయింది. అయితే కుటుంబీకుల సహకారంతో ఆమెను అదృశ్యమైన విజయలక్ష్మిగా గుర్తించారు. అయితే ఆమెది హత్యనా, లేక ఆత్మహత్యనా అన్న విషయం పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంతకల్లుకు తరలించారు. మహిళ అదృశ్యమైన కేసు గుత్తి అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో నమోదు కాగా గుర్తుతెలియని మహిళ మృతదేహం ఎర్రతిమ్మరాయుని చెరువులో లభించడంపై గుంతకల్లు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. అయితే ఈ కేసును గుత్తి లేదా గుంతకల్లు రూరల్‌పోలీసులు ఎవరుదర్యాప్తు చేయాల్సింది ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

బాల్య వివాహాలు నిర్మూలన.. బాలికల అవగాహనతోనే సాధ్యం

- మహిళా శిశు సంక్షేమశాఖ మిషన్ కోఆర్డినేటర్ డా.బిఆర్.శ్రీదేవి

మాట్లాడుతున్న మిషన్ కోఆర్డినేటర్ డా.బిఆర్.శ్రీదేవి ,విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

బెలుగుప్ప, నవంబర్ 28 ప్రభాతవార్త

బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలంటే బాలికల్లో విస్తృతంగా అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని మహిళా శిశు సంక్షేమశాఖ మిషన్ కోఆర్డినేటర్ డా.బిఆర్.శ్రీదేవి పేర్కొన్నారు. జిల్లా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలికల రక్షణ, విద్య, చట్టపరమైన అవగాహన పెంపొందించే కార్యక్రమాన్ని 15 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బెలుగుప్ప మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ప్రాజెక్టు డైరెక్టర్ అరుణకుమారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మహిళా శిశు సంక్షేమ శాఖ కోఆర్డినేటర్ బిఆర్.శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం జిల్లాలో 32 కెజిబివిలలో చదువుతున్న వేలాది మంది బాలికలకు బాల్య వివాహాలపైన అవగాహన కల్పించడం, ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమన్నారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 12వ తేది వరకు జిల్లాలో ప్రతిరోజు రెండు కెజిబివిలలో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా బెలుగుప్ప, ఆత్మకూరు, కస్తూర్బా పాఠశాలలో బాలికలలో చట్టాలు, రక్షణ వ్యవస్థలు, హక్కులపై చైతన్యం పెంచడమే మా ధ్యేయమని, మీరు సురక్షితంగా ఉండటమే కాదు, మీ మట్టూ ఉన్న వారిని కూడా రక్షించే శక్తి మీలో ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్యం.. అనంతపురం జిల్లాను బాల్య వివాహాలు లేని జిల్లాగా రూపొందించడం, దీనిని ప్రతిశాఖ పాఠశాలలు, ఉపాధ్యాయులు గ్రామ స్థాయి కమిటీలు, మండల స్థాయి కమిటీలు, ముఖ్యంగా బాలికలు కలిసి ముందుకు రావాలని పేర్కొన్నారు. బాలికలు 18 సంవత్సరాలు పైబడి ఉన్నప్పుడు మాత్రమే వివాహాలు చేసుకోవాలని తెలిపారు. అందులో భాగంగా జిల్లా సమన్వయ కర్త చైల్డ్‌హెల్ప్‌లైన్ 1098 కృష్ణమాచారి మాట్లాడుతూ.. మహిళా శిశు సంక్షేమం ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష వారి సహకారంతో అన్ని కెజిబివిలు శిక్షణ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు చైల్డ్ హెల్ప్‌లైన్ జిల్లా సమన్వయ కర్త కృష్ణమాచారి పేర్కొన్నారు.

ప్రతి బాలికకు బాల్య వివాహాలు, వాటి పరిణామాలు, ఫోక్సో యాక్ట్ 2012, బాల్య వివాహాల నిరోధక చట్టం 2006, ఆంధ్రప్రదేశ్ మెడల్స్ రూల్స్ 2023, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, దత్తత ప్రక్రియ, మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి, వన్‌స్టాప్ సెంటర్లను తెలుసుకోవాలన్నారు. అనంతరం బాలికలకు పోటీలను నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. ట్రైనింగ్ ఎస్సై జి.మహేష్ మాట్లాడుతూ.. బాలికలకు ఆన్‌లైన్‌గేమ్స్, ప్రమాద కరమైన సోషల్ మీడియా కార్యకలాపాలకు దూరంగాఉండాలని, ఎటువంటి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌వేదింపులకు ఎదురైనా వెంటనే 112, 100 లేక 1098 నెంబ్కలకు కాల్ చేసి పోలీసు శాఖను సంప్రదించాలన్నారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం